రుణమాఫీపై కాంగ్రెస్ విఫలం

కూలీలతో మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

జైనథ్, ఏప్రిల్ 29 : రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల తో పాటు రైతులకు ఇచ్చిన హామీ రూ.2 లక్షల రుణ మాఫీపై సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే పాయల శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గిమ్మ(కే) గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాందాస్, ఉపాధ్యక్షుడు వెంకన్న, ప్రధాన కార్యదర్శి మోహన్, నాయకులు ముకుంద్‌రావ్ భగవంత్‌రావ్, శక్తి కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడే పోస్టర్ ఆవిష్కరణ

కరపత్రాలను విడుదల చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఎదులాపురం, ఏప్రిల్ 29 : ఆదిలాబాద్‌లోని మార్కెట్ యార్డులో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ వర్కర్స్‌తో కలిసి 138వ మేడే పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ ప్రభుత్వాన్ని ఓటు ద్వారా గద్దెదించి గుణపాఠం చెప్పాలన్నారు. మేడే రోజు జిల్లా కేంద్రంలోని నేతాజీ చౌక్‌లో నిర్వహించే బహిరంగ సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే అప్రోజ్, కార్మికులు రామక్క, రాధమ్మ, వినోద్, రాంబాయి, లక్ష్మి, కళాబాయి, మల్లమ్మ, సుల్తానా, సునీత పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

ఎదులాపురం, ఏప్రిల్ 29 : ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం 138వ మేడేకు సంబంధించిన కరపత్రాలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పేర్క దేవీదాస్, ఎస్ నవీన్‌కుమార్, నాయకులు పండుగ పొచ్చన్న, రంజిత్ కుమార్, సురేశ్, శంకర్, రవి పాల్గొన్నారు.

నీటి కుంటలో పడి ఒకరి మృతి

భైంసాటౌన్, ఏప్రిల్ 29: మండలంలోని వాటోలి గ్రామానికి చెందిన ముత్తన్న (46) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం అదే గ్రామానికి చెందిన జాదవ్ సుభాష్ ట్రాక్టర్‌పై జాదవ్ విశ్వనాథ్ మక్క చేనులోకి వెళ్లాడు. అక్కడికి వెళ్లాక ట్రాక్టర్‌ను చేనులోనే వదిలేసి కనిపించకుండా పోయాడు. ఆచూకీ కోసం వెతకగా విశ్వనాథ్ చేను సమీపంలో గల నీటి కుంటలో పడి చనిపోయాడు. సోమవారం మృతదేహం పైకి తేలగా పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. నీళ్ల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి చనిపోయినట్లు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మోసపోతాం

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు
- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ శ్రేణులు

ఎదులాపురం, ఏప్రిల్ 29 : మాయ మాటలు, అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, దానికి ఓటేస్తే మోసపోతామని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారాన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని అందుకు పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సీనియర్ నాయకులు యూనిస్ అక్బానీ, మాజీ జడ్పీటీసీ అశోక్, పట్టణాధ్యక్షుడు అలాల్ అజయ్, మున్సిపల్ మాజీ చైర్మన్ బాదం గంగన్న, కౌన్సిలర్లు పవన్ నాయక్, పండ్ల శ్రీను, భూమన్న, రాంకుమార్, నర్సింగ్, మాజీ ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, పట్టణ అధ్యక్షురాలు స్వరూపరాణి, కార్యదర్శి మమత, నాయకులు నిరటి ఉదయ్ కిరణ్, శ్రీనివాస్, కరుణ పాల్గొన్నారు.

ఎదులాపురం, ఏప్రిల్ 29 :ఆదిలాబాద్‌లోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మజర్ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో కారు గురుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు.

ఇంటింటికీ తిరుగుతూ.. మహిళలకు బొట్టు పెడుతూ..

ఎదులాపురం, ఏప్రిల్ 29 : ప్రజల కోసం పని చేసే బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఐసీడీఎస్ మాజీ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల కోరారు. శాంతినగర్, తిర్పెల్లి, వివిధ కాలనీల్లో తిరుగుతూ ప్రచారం చేశారు. మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వరూపరాణి, కార్యదర్శి మమత, నాయకులు కరుణ, పర్వీన్, తదితరులు ఉన్నారు.

తాంసి, ఏప్రిల్ 29 : మండలంలోని గిరిగాం, వామన్‌నగర్, అంబుగామ, లింగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ , రఘున్న, మహేందర్, వినోద్ రెడ్డి, అశోక్, కాంత్ రెడ్డి, ఆశన్న, తులసీరాం, వెంకట్ రెడ్డి, కల్యాణ్, పోచ్చన్న, రామన్న పాల్గొన్నారు.

బోథ్, ఏప్రిల్ 29 : మండలంలోని సోనల, టీవీటీ, పరుపుల పల్లె, మందబొగూడ, కుచిర్యాలతండా, నాగపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి కేసీఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కోవ సుమిత్రబాయి, భీంరావ్, రమేశ్, సురేశ్, గోపాల్, దేవీదాస్, సురేందర్ యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ రుక్మాణ్ సింగ్, సుభాష్, బాబుసింగ్, నరేందర్, సోలంకి సత్యనారాయణ, రూప్‌చంద్, రమేశ్, హరీశ్, గంగారెడ్డి, బాపురెడ్డి, మునేశ్వర్ సోమన్న, బుచ్చన్న పాల్గొన్నారు.



ఎదులాపురం : ప్రచారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లతో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

తాంసి(తలమడుగు), ఏప్రిల్ 29 : తలమడుగు మండలం పల్సి(బీ), తండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, అభిరాం రెడ్డి, ఆశన్న యాదవ్, రమాకాంత్, రాగి రామకృష్ణ, తోట ప్రమోద్, రాంబాయి, కాశీనాథ్, పల్లవి, ప్రకాశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాంసి: ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరడిగొండ, ఏప్రిల్ 29 : యాపల్‌గూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. అలాగే బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదేశాల మేరకు అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు నేరడిగొండలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనిల్ అన్న యువ సైన్యం నియోజకవర్గ అధ్యక్షుడు ఎలేటి దేవేందర్‌రెడ్డి ప్రజలను ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు సయ్యద్ జహీర్, వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి, నాయకులు మదన్‌సింగ్, ఉప్పు పోశెట్టి, నారాయణ, యువ సైన్యం సభ్యులు ప్రదీప్‌సింగ్, శేఖర్, రాజు, రాజశేఖర్, సుమన్, సురేందర్, శ్యాంరెడ్డి, అన్వేశ్, అనిల్, ప్రీతమ్, లక్ష్మణ్, కృష్ణ, సాయి, గణేశ్, ఆనంద్, సురేశ్, ప్రశాంత్, సాయిరాజ్ పాల్గొన్నారు.

బోథ్: నాగపూర్‌లో మహిళలతో మాట్లాడుతున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

ఇచ్చోడ, ఏప్రిల్ 29 : కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. బాదిగూడ, దాబా(కే) గ్రామాల్లో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ హామీని నెరవేర్చ లేదన్నారు. ఆదివాసులను ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు పాండు, పెంటన్న, చందు, సూర్యకాంత్, దేవీదాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

జైనథ్, ఏప్రిల్ 29 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మార్నేట్టి గోవర్ధన్ అన్నారు. సోమవారం కేర్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, నాయకులు ఊశన్న, పురుషోత్తం యాదవ్, భోజన్న, మహేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ఓటు అభ్యర్థిస్తున్న అనిల్ అన్న యువసైన్యం సభ్యులు

ఇచ్చోడ: మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

జైనథ్: కేర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, నాయకులు

రాత్రిపూట స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం

భైంసా, ఏప్రిల్ 29 : పట్టణంలో నేటి నుంచి రాత్రిపూట పోలీసుల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని పట్టణ సీఐ రాజారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా రాత్రిపూట స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, 9 గంటలకు దుకాణాలు మూసివేసిన తర్వాత ద్విచక్రవాహనాలు తీసుకొని బయటకు వచ్చిన పిల్లలపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కావున తల్లిదండ్రులు గమనించి ద్విచక్రవాహనాలను రాత్రి 9 గంటల తర్వాత పిల్లలకు ఇవ్వవద్దని సూచించారు. అంతేగాకుండా భైంసా కూరగాయల మార్కెట్ వేళలు ఉదయం 4 గంటల తర్వాత తీసుకురావాలని, దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నదని, రోడ్డుపై కాకుండా గాంధీగంజ్‌లో ఈ హోల్‌సెల్ కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఉపాధి హామీ పనులు సక్రమంగా చేపట్టాలి

నేరడిగొండ, ఏప్రిల్ 29 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో రజ్వీర్ సిబ్బందికి సూచించారు. సోమవారం నేరడిగొండలో చేపడుతున్న సీసీటీ ట్రెంచ్ పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, ఎఫ్ఏ లత ఉన్నారు.

బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

నిర్మల్‌టౌన్, ఏప్రిల్ 29 : దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాదాన్ని అరికట్టడం కోసం కేంద్రంలోని బీజేపీని ఓడించి బుద్ధి చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూతన్ కుమార్ అన్నారు. సోమవారం నిర్మల్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1వ తేదీన కార్మిక వర్గం 138వ మేడేను పెద్ద ఎత్తున జరుపుకోవాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 42 చట్టాలను రద్దు చేసిందని మండిపడ్డారు. సమావేశంలో సీఐటీయూ కోశాధికారి లలిత, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి శైలజ, గ్రామ పంచాయతీ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సుజాత, నవీన్, జిల్లా అధ్యక్షుడు తొడసం శంభు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సాయికిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ అర్బన్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతుల ద్వారా పోస్టులను భర్తీ చేయాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 29: ఉద్యోగోన్నతుల ద్వారా పీడీ పోస్టులను భర్తీ చేయాలని పేటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ సోమవారం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. టీడబ్ల్యూఎస్ఎస్‌వో, టీడబ్ల్యూడీఎస్‌వో, టీడబ్ల్యూఏఎస్‌వో పోస్టులను అప్‌గ్రేడ్ చేసి భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌టీటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పవార్, టీడబ్ల్యూఏఎస్‌వో హేమంత్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ఏప్రిల్ 29 : పట్నాపూర్ గ్రామానికి చెందిన పెందుర్ మారన్న ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు ప్రశాంత్, మాజీ సర్పంచ్ బాబుసింగ్ ఉన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 29 : సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాలని మహిళా సాధికారత జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద, సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి అన్నారు. సోమవారం కేస్లాపూర్, వడగాం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సఖీ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైకో సోషల్ కౌన్సెలింగ్, న్యాయ, పోలీస్, వైద్య సహాయం, తాత్కాలిక వసతులు కల్పించే కార్యక్రమాలపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

ఉట్నూర్, ఏప్రిల్ 29 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ సోమవారం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సొకత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 29 : నిర్మల్ పట్టణ మున్నూరుకాపు యువజన సంఘం సభ్యుడు పోల సంతోష్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం యువజన సంఘం సభ్యులు పరామర్శించి సంఘం తరపున రూ.50 వేల చెక్కును అందజేశారు. ఇక్కడ అధ్యక్షుడు గంట రాకేశ్, ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు నరేందర్, అనిల్, కోశాధికారి చిరంజీవి, ఇప్ప శేఖర్, సంయుక్త కార్యదర్శి సందీప్, శివ, శ్రీధర్, పద్మాకర్, సత్యనారాయణ, రవి, మహేశ్ ఉన్నారు.

మే 2లోపు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 29 : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు, ఇంప్రూమెంట్ పరీక్ష రాసే విద్యార్థులు తమ పరీక్ష ఫీజును మే 2వ తేదీలోపు కళాశాలలో చెల్లించాలని జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి పరశురాం తెలిపారు. వీరికి మే 24 నుంచి 31వ తేదీ వరకు పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 29 : నిర్మల్‌లో సహస్ర మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు నిర్వహించారు. 60-63 కేజీల బాలికల విభాగంలో కొండూరు రిషిక, 50-52 కేజీల బాలుర విభాగంలో ఇర్ఫాన్ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా క్రీడల అధికారి నఫేఖాన్, జిల్లా బాక్సింగ్ ప్రధాన కార్యదర్శి చందుల స్వామి తెలిపారు. వీరు వచ్చే నెల 3-5వ తేదీ వరకు హైదరాబాద్‌లోని లాలాగూడలోని బాక్సింగ్ అకాడమీలో జరిగే రాష్ట్రస్థాయి పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా బాక్సింగ్ అధ్యక్షుడు శ్రీధర్, కోచ్ చిరంజీవి అభినందించారు.

అల్ఫోర్స్ విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈవో

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 29 : నాణ్యమైన విద్య ద్వారా విజయాలను నమోదు చేయడమే ఉజ్వల భవిష్యత్‌కు పునాది అని నిర్మల్ డీఐఈవో జాదవ్ పరశురాం అన్నారు. డీఐఈవో కార్యాలయంలో సోమవారం ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను అభినందించారు. ఇంటర్‌లో ఘన విజయాలు సాధిస్తున్న సంస్థ అధినేత నరేందర్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశానికి తరలిరావాలి

మాట్లాడుతున్న జాన్సన్‌నాయక్

ఖానాపూర్, ఏప్రిల్ 29 : కడెం మండలంలోని కొండుకూర్ ఎస్కే ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగే కార్యకర్తల సమావేశానికి ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ కోరారు. సోమవారం పట్టణంలోని క్యాంపు క్యాంపు కార్యాలయంలో పలు మండలాల నాయకులతో మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు హాజరుకానున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆయా మండలాల కార్యకర్తలు, నాయకులకు ఆయన దశ దిశ నిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎంపీపీ మొయిద్, వైస్ఎంపీపీ వాల్సింగ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖలీల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సక్కారం శ్రీనివాస్, నాయకులు రాజగంగన్న, ప్రదీప్, మహేందర్,గోపాల్, రాజు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

దస్తురాబాద్, ఏప్రిల్ 29 : కడెం మండలంలోని కొండుకూర్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో పాల్గొనాలని కోరారు.

అప్రరిశుభ్రత వాతావరణంలో తహసీల్ కార్యాలయం

చెత్త, బీర్‌సీసాలతో కార్యాలయ పరిసరాలు

దస్తురాబాద్, ఏప్రిల్ 29 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. కార్యాలయ ఆవరణలో చెత్త, మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. సిబ్బంది వాటిని తీయకపోవడం గమనార్హం. కార్యాలయ ఆవరణలోని నేలరాలిన చెట్ల ఆకులకు వేసవికాలంలో ఏ చిన్న పొరపాటున నిప్పు అంటుకుంటే పరిస్థితి ఏమిటి. ఇకనైన కార్యాలయాన్ని శుభ్రత వాతావరణంలో ఉంచాల్సిన అవసరం ఉంది. తహసీల్దార్ ఛాంబర్‌లోఉదయం 10.30, 10.44 గంటల సమయంలో అధికారులు లేక పోయిన వెలుగుతున్న బల్బులు, తిరుగుతున్న కూలర్, ఫ్యాన్లు దర్శనమిచ్చాయి. అధికారుల నిర్లక్ష్యం వలన విద్యుత్ వృథా అవుతుంది. ప్రభుత్వానికి నష్టాన్ని మిగుల్చుతున్నారు. కార్యాలయంలో అధికారులు ,సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

దస్తురాబాద్,ఏప్రిల్ 29 : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎంపీవో అనిల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ పరిశీలించారు. కేంద్రాల్లో ఫర్నిచర్, మరుగుదొడ్లు, తదితర మౌళిక వసతులను పరిశీలించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉద్యోగాలు కల్పించేందుకే జాబ్ మేళాలు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 29 : జిల్లాలోని నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీమారావ్ అన్నారు. సోమవారం నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జియో, ముత్తూట్ కంపెనీలో మొత్తం 15 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. టీవీఎస్ కంపెనీలో సైతం ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శంకర్, రవికుమార్, డాక్టర్ పీజీ రెడ్డి, శ్రీహరి, శ్రీనివాస్, అధ్యాపకులు, ఆయా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

భైంసాటౌన్, ఏప్రిల్ 29 : సిద్దూర్ గ్రామంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అబ్దుల్ రజాక్, బహుజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899

NT-311840-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

మక్కపంట దగ్ధం

భైంసాటౌన్, ఏప్రిల్ 29: కామోల్ గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి మక్క చేనుకు షార్ట్ సర్క్యూట్‌తో నిప్పు అంటుకుంది. సుమారు 40 క్వింటాళ్ల మక్కపంట కాలి బూడిదైపోయింది. తన పొలానికి అనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల నిప్పు రవ్వలు పడడంతో పంట కాలిపోయినట్లు నవీన్ తెలిపారు.

దుబాయ్‌లో మండల వాసి మృతి

సాయన్న (ఫైల్)

ముథోల్, ఏప్రిల్ 29 : మచ్కల్ గ్రామానికి చెందిన మల్లెపూల సాయన్న (37) దు